కొత్తూరు ఎస్ఐ ఎం.ఎ అహమ్మద్ బదిలీ

విశాలాంధ్ర కొత్తూరు : కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.ఎ అహమ్మద్ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్‌కు బదిలీ అయినట్లు కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాద్ తెలిపారు. కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ఐ అహమ్మద్‌ను శాలువా కప్పి సత్కారం చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ అహమ్మద్ తన వృత్తిని ఎంతో బాధ్యతాయుతంగా చేసి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలియజేసారు.

ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా ఫిబ్రవరి 6,7,8,9 తేదీలలో జరుగుతున్న ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజాడ యుగంధర్ పిలుపు నిచ్చారు. బుధవారం సరుబుజ్జిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తును తీర్చి దిద్దడంలో యువత పాత్ర అత్యంత కీలకమైనదని, నైతిక విలువలను, యువతలో ప్రగతిశీల భావాన్ని పెంపొందించడంలో అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువజన హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ అలుపెరగని పోరాటం చేయడంలో కృషి చేస్తుందని పిలుపు నిచ్చారు. పోరాటాల పురిటిగడ్డగా నెలకొన్న శ్రీకాకుళం జిల్లాలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున యువత కదిలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ ఆమదాలవలస నియోజకవర్గ నాయకులు ఎస్. సింహాచలం, ధర్మారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అణుశక్తిపై అవగాహన కోసం 'ఆటమ్ ఆన్ వీల్స్' ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భారత ప్రభుత్వ అటామిక్ ఎనర్జీ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్పీసీఐఎల్), అణు శక్తి యొక్క ప్రయోజనాలు మరియు సామాజిక ఉపయోగాల గురించి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు భారతదేశంలో అణు విద్యుత్తు కర్మాగారాలను సురక్షితంగా నిర్వహించడం గురించి ప్రజలకు తెలియజేసేందుకు భారతదేశ వ్యాప్తంగా వరుసగా అనేక ప్రచారాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆటమ్ ఆన్ వీల్స్" అనే ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రచారాలను ప్రారంభించారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఎన్పీసీఐఎల్ డిప్యూటి జనరల్ మేనేజర్ అమితేష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విద్యార్థులకు రేడియేషన్, అణు వ్యర్థాల నిర్వహణ, రక్షణ గురించి లోతుగా, తదితర వాటితో సహా అణు విద్యుత్తు యొక్క వివిధ అంశాల గురించి వివరించారు. అన్ని సోర్సుల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి ప్రక్రియ గురించి, అణు విద్యుత్తును క్లీన్, గ్రీన్, సురక్షితమైన మరియు సుస్థిరమైన విధానంలో ఉత్పత్తి చేసే ప్రక్రియ గురించి తెలిపారు. ప్రజల్లో అణు శక్తి గురించి చైతన్యాన్ని పెంచేందుకు

ఎన్ పిసిఐఎల్ చేసిన కృషిని ఆ సంస్థ కోవాడ ప్రాజెక్టు హెడ్ రవి కుమార్ బళ్ళ వివరించారు. రానున్న 3 నెలల్లో, శ్రీకాకుళం జిల్లాలోని కోవాడలో నెలకొల్పబోతున్న అటామిక్ పవర్ ప్రాజెక్ట్ పరిసర గ్రామాల్లోని పంచాయతీ భవన్, స్కూళ్ళు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సెంటర్లు, తాలూకా భవన్ లాంటి ముఖ్యమైన ప్రదేశాలను ఈ మొబైల్ ఎగ్జిబిషన్ బస్సు కవర్ చేస్తుందని, అణు శక్తి యొక్క వివిధ అంశాలను ప్రజలకు వివరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రెయ్యమ్మ తల్లిని దర్శించుకున్న తిలక్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం గోవిందపురం గ్రామంలో జరిగిన రెయ్యమ్మ తల్లి జాతర మహోత్సవ వేడుకల్లో రెయ్యమ్మ తల్లిని బుధవారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ బుధ వారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపిపి నదుపూరి శ్రీరామమూర్తి, సంతబొమ్మాళి మాజీ పిఎసి ఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు (గోవిందారావు), స్థానిక సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, రేయ్యి ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మార్పు నాగభూషణం, పరపటి శ్రీనివాస్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సారవకోట గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - జలుమూరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుండి ప్రారంభమై 20 బుధవారంతో ముగిసాయి. గత వారం రోజులుగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంద లోకనాథంచే బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యతోపాటు వివిధ పోటీలలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ఆయనతోపాటు గ్రంథాలయ అధికారిని డి సాయమ్మ సహాయ అధికారి ఋష్యశృంగు దుర్గాజి, విశ్రాంతి ఉపాధ్యాయుడు జెకె పట్నాయక్ స్థానిక వ్యాపారి కోట్ని ప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

ఉద్దాన ప్రాంతానికి ఎన్టీఆర్ సుజలధార పథకం సంజీవిని లాంటిది

పలాస ఎమ్మెల్యే శిరీషా

విశాలాంధ్ర - కాశీబుగ్గ : ఉద్దాన ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజలధార పథకం కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో ఒక సంజీవనిలా పని చేస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. బుధవారం అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మరోసారి కిడ్నీ మహమ్మరి అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో 7 మండలాల్లో కిడ్నీ వ్యాధి ప్రబలి ఉందని, 2014లో చంద్రబాబునాయుడు కిడ్నీ ప్రభావిత గ్రామాలకు శుద్ధజలాన్ని అందించేందుకు ఎన్టీఆర్ సుజలధార పథకారం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పలాస నియోజకవర్గంలో 135 యూనిట్లకు గాను ఐదేళ్లుగ గత ప్రభుత్వం ఈ పథకంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రస్తుతం 54 మాత్రమే పని చేస్తున్నాయన్నారు. కిడ్నీ వ్యాధులను అరికట్టేందుకు ప్రస్తుతం ఉన్న యూనిట్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు నూతన యూనిట్లను ఏర్పాటు చేస్తే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. దీనిపై ఉపసభాపతి స్పందించి ప్రస్తుతం యూనిట్లకు మరమ్మతులు చేపట్టి లేని చోట కొత్త యూనిట్లును ఏర్పాటు చేయాలని డిప్యూటీ సి.ఎం పవన్‌కళ్యాణ్‌ను కోరారు.

26న కేంద్ర ప్రభుత్వ విధానాలపై శంఖారావం

కేంద్ర కార్మిక, రైతు సంఘాల పిలుపు

విశాలాంధ్ర - పలాస : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న ఆర్ డిఓ కార్యాలయం వద్ద కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో శంఖరావం, ధర్నా చేపడు తున్నామని ఆయా సంఘాల నాయకులు తెలిపారు. బుధ వారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, స్వామీనాథన్ కమిటీ సిఫార్సులు ప్రకారం రైతు గిట్టుబాటు ధరకు చట్టం చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణ ఆపాలని, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ధరలు అదుపు చేయాలని, ప్రజా పంపిణీ పథకాన్ని బలిపేతం చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఆందోళన సంబంధించిన కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు.శంఖారావం ప్రచారంలో భాగంగా 22న ద్విచక్ర వాహనాల ర్యాలీ చేపడుతున్నట్టు తెలిపారు. ఈ ర్యాలీ, ధర్నా లలో కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్ గణపతి, ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ వేణుగోపాల్, రైతు కూలి సంఘం నాయకులు వి.మాధవరావు, ఏపీ రైతు సంఘం నాయకులు కె బాలాజీరావు, ఐయఫ్టియు నాయకులు జె వీరాస్వామి, కాంగ్రెస్ ప్రజా సంఘం నాయకులు బద్రి సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం పట్ల పట్టుదల ఉండటమే విజయానికి సూత్రం

సామాజిక కార్యకర్త ఎం.వి.ఎస్.ఎన్.శాస్త్రి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రతి ఒక్కరు తాము ఎంచుకున్న రంగంలో నిర్దేశించుకున్న లక్ష్యం పట్ల పట్టుదల ఉండటమే విజయానికి మూల సూత్రమని సామాజిక కార్యకర్త ఎం.వి.ఎస్.ఎస్.శాస్త్రి బుధవారం అన్నారు. స్థానిక కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో విద్యార్థులతో పలు అంశాలపై శాస్త్రి మాట్లాడుతూ సమాజంలో విజేతలుగా నిలుస్తున్న వారు నిరంతర పరిశ్రమ ద్వారా అనుకున్నది సాధించి ప్రపంచానికి ప్రభావితం చేశారన్నారు. రైలు ప్రమాద ఘటనలో కాలు పోగొట్టుకున్న అరుణిమా సిన్హా అకుంఠిత దీక్షతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి ప్రపంచానికి చాటి చెప్పిన స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని, రెండు చేతులు లేకపోయినా తన కాలితో విల్లంబులు ఎక్కిపెట్టి ఒలింపిక్స్ లో పతకం సాధించిన షీతల్దేవిలో ఉన్న మనోధైర్యం, పోలియోతో రెండు కాళ్లు చచ్చుబడిపోయిన మొక్కవోని పట్టుదలతో చదివి ఐఏఎస్ మూడుసార్లు సాధించిన బాలలత అందించిన పోరాటాన్ని విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకొని, పోటీ ప్రపంచంలో చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించు కుంటూ తల్లిదండ్రుల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రతి విద్యార్థి తనను తాను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని శాస్త్రి పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ బి.ఎఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మాట్లాడుతూ ఆన్లైన్లో 2,500 కోర్సులు పూర్తి చేసి రికార్డు నెలకొల్పిన శాస్త్రిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, ఎన్ఎస్ఎస్ పీవో ఎల్.మోహన్ రావు, లైబ్రేరియన్ పి.వై.కమల్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలతో పాటు మహనీయుల దినోత్సవాలను నిరంతరం నిర్వహిస్తూ విద్యార్థులకు వారి స్ఫూర్తిని అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. తొలుత గ్రంథాలయ ఉద్యమ పితామహుడు ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలిఘటించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసి, ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ఏపీవో పైడిరాజు, లెక్చరర్ హరి, సమాజ సేవకులు ఉర్లాం. శివతేజ పాల్గొన్నారు.

ఆమదాలవలస : గ్రంథాలయాలు సమాజంలో జ్ఞాన మంది రాలుగా నిలుస్తాయని పలువురు వక్తులు అన్నారు. బుధవారం గ్రంథాలయ వారోత్స వాలు ముగింపు సభలో పలువురు మాట్లాడారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు లో భాగంగా ముగింపు కార్యక్రమం శాఖ గ్రంథాలయం ఆమదాలవలసలో సభా ధ్యక్షులుగా గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం కల్లేపల్లి అప్పల రాములు వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ సహాయ గవర్నర్ జలుమూరు వెంకు బాబు, విశిష్ట అతిథిగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నగర్ హై స్కూల్ బొడ్డేపల్లి రామకృష్ణ లు గ్రంథాలయ విశిష్ట తను వివరించారు. ఆహ్వానితులుగా బొంగు సత్యనారాయణ రిటైర్డ్ హెచ్ఎం రోటరీ క్లబ్ తరపున భగవద్గీత గ్రంథాలను విద్యార్థులకు హాజరైన ఉపాధ్యాయులకు వితరణ చేశారు. రిటైర్డ్ హెచ్ఎం తమ్మినేని సూర్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంపోలు సూర్య రావు మరియు గేటు హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు టీవీ రమణమ్మ, ఉపన్యా సకులుగా పాల్గొన్నారు. బహుమతి ప్రదాతగా ఆముదాలవలస టౌన్ రోటరీ క్లబ్ అధ్య క్షులు వల్లె తేజ లక్ష్మి, చేతుల మీదుగా వివిధ అంశాలలో నిర్వహించిన పరీక్షలలో విజే తలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతు లు ప్రధానం చేశారు. గ్రంథాలయము సమాజానికి ఒక జ్ఞాన దేవాలయం అని దీనిని ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాలని వక్తలు సూచించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలలు చింతాడ, గేటు, మెట్ట క్కివలస, బాలికల ఉన్నత పాఠశాల విద్యా ర్థిని విద్యార్థులు వివిధ పోటీ లలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సాధించారు గెలుపొందిన వారికి వల్లె తేజ లక్ష్మి బహుమతులతో పాటు భగవద్గీత గ్రంథాలను అందచేశారు. శాఖ గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు ధన్యవాద ములు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగించారు.

కాకినాడ శ్రీ ఆదిత్య లో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఉన్న కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 14 వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించిన వారోత్సవాలు బుధవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఏయూ ప్రొఫెసర్ డాక్టర్ దువ్వ చక్రపాణి హాజరయ్యి విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనం ఎంతో అవసరం అని, దానికి అనుగుణంగా ఉండే గ్రంథాలయాల్లో విద్యార్థులు ఎక్కువ సనయం గడిపి పుస్తకాలతో కుస్తీ చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చు అన్నారు. నేటి రోజుల్లో డిజిటల్ గ్రంథాలయ వ్యవస్థ తో మరింత వెసులుబాటు కలిగింది అన్నారు. ప్రతీ ఒక్కరూ వీటిని ఉపయోగించి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని కోరారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి సుబ్రమణ్యం, డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, లైబ్రేరియన్ వి.కృష్ణారావు, ఎన్ఎస్ఎస్పిఓ ఎమ్.నాగభూషణం తదితరులు పాలోన్నారు.

ప్రజలకి ఎప్పుడూ అండగా ఉంటా

యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఇప్పిలి జగదీశ్వరరావు

విశాలాంధ్ర - టెక్కలి : కొన్ని సంవత్సరాలుగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఇప్పిలి జగదీశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ నా తొలి దశ నుండి పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ జీవితకాలం రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతం చేసేందుకు నా ప్రాణం ఉన్నంత వరకు కృషి చేస్తానని అన్నారు. యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నాకు ఇచ్చిన ఈ పదవిని సక్రమంగా నిర్వర్తిస్తానని, యాదవ ప్రజలకి ఎప్పుడూ అండగా ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చిన పథకాలను వారికి అందేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కారమయ్యే విధంగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంచే యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించబడిన ఇప్పిలి జగదీశ్వర్ రావుకి యాదవ నాయకులు, కుటుంబీకులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

మండల సమస్యలను లోకేష్ దృష్టికి

విశాలాంధ్ర - కంచిలి : మండలంలోని పలు సమస్యలను టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు ఇచ్చాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాలం అశోక్ తో కలిసి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు నదుల అనుసంధానం కోసం వివరించారు. ఇక్కడ రైతులు బాగుండాలి అంటే నీటి కొరత లేకుండా చుకోవాలి అందుకు గాను నదుల అనుసంధానం అనేది అత్యవసరం అని అలానే జలవనరులను జత కట్టాలి అప్పుడే ఇక్కడ నేల సశ్యశ్యామలంగా ఉంటుందని అలానే కొన్ని గ్రామల్లో రోడ్లు వేయడం జరిగింది కానీ ఇంకా చాలా గ్రామాలకు రోడ్లు వేయాలని సూచించారు. దీంతో పాటుగా మండలం ఒరియా నారాయణపురం లో తెలుగు మరియు ఆంగ్లం ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఆ గ్రామం లో తెలుగు విద్యార్థులు సుమారు రెండు కిలోమీటర్లు దూరం లో గల బంజిరి నారాయణపురం వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని దీని వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి నారా లోకేష్ దృష్టిలో ఉంచారు.

ప్రజా హక్కుల సభ ర్యాలీని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పలాస : విజయవాడ జింఖానా మైదానంలో డిసెంబర్ 4న జరుగనున్న 'ప్రజా హక్కుల సభను,ర్యాలీ విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కార్యకర్తలు బుధవారం పలాస కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ నుండి శ్రీనివాస్ లాడ్జ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ శంకర్,లిబరేషన్ కేంద్ర కమిటి సభ్యులు మరియు రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారాజులు మాట్లా డుతూ అధికారంలోకి రావడం కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో జనాకర్షణ పథకాలను ప్రకటించి, తీరా అధికారం చేపట్టి నాలుగు నెలలైనా ఆ పథకాల అమలు ఊసెత్తడం లేదంటూ విమర్శించారు. చంద్రబాబు దృష్టంతా కార్పోరేట్ కంపెనీలు, కాంట్రాక్టర్లు, విద్యా, వైద్య రంగ మాఫియాలను సంతృప్తి పరచడం పైనే ఉందన్నారు. వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, మద్య తరగతి ప్రజల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా గత పదేళ్ళుగా మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విదానాలతో ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేసిందంటూ విమర్శించారు. తెలుగు నేలలో మతోన్మాద రాజకీ యాలను తరిమికొట్టాలన్నారు. అధికార, ప్రతిపక్షాల అసమర్ధత వల్ల రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్య, ఉపాధి, కనీస వేతనాలు, అధిక ధరల కట్టడి, కనీస మద్దతు ధరలు, వ్యవసాయ కూలీలకు పెన్షన్ వర్తింపు, మహిళలకు భద్రత తదితర డిమాండ్లను ప్రజా పోరాటాల ద్వారానే సాధించుకోవాలన్నారు. ప్రజలే ప్రతిపక్షంగా నిలబడాలని సూపర్ సిక్స్ తో పాటు పీపుల్స్ సిక్స్ పథకాలు అమలు జరగాలంటే ఛలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు పిలుపునిచ్చారు. ర్యాలీ కార్యక్రమంలో సీనియర్ నేత మద్దిల మల్లేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు లిబరేషన్ అనుబంధ సంస్థల రైతాంగ నాయకులు మద్దిల రామారావు, ఎఐసిసిటియు నాయకులు పోతన పల్లి కామేశ్వరరావు,కుత్తుం దుష్యంత్, ఐప్వా నాయ కులు ఈశ్వరమ్మ, వరలక్ష్మి, సుందరమ్మ, జయ లక్ష్మి, పోతనపల్లి అప్పారావు,పిన్నింటి నాగేశ్వరరావు, రాజారావు, జగదీష్ రామక్రిష్ణ యుగంధర్, కైలాస్, నారాయణ, దీవు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి : ఎస్ఐ మోహన్‌కుమార్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : విద్యార్థులు విద్యతోనే అభివృద్ధి చెందుతారని ఎస్.ఐ బి.మోహనకుమార్ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వజ్రపుకొత్తూరులో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇవో - 2 బి.రమణ, గ్రంథాలయ అధికారి ఎ.పోలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందస : మందస శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో నవీన్, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎం.ధర్మారావు, హరిబంద్, జె.నారాయణరావు, వై.రమేష్‌కుమార్, ఆర్.మోహనరావు, గ్రంథాలయాధికారి విజయలక్ష్మీ పాల్గొన్నారు.

బాలల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ శాంతిశ్రీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బాలల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతి శ్రీ వెల్లడించారు. డిశంబరు 3వ తేదీన జరుగనున్న ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి విభిన్న ప్రతిభా వంతుల ఆటల పోటీలను ఆర్ అండ్ బి డచ్ భవనం వద్ద నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో బుధవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు బాలల హక్కుల దినోత్సవ వేడుకలలో భాగంగా బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నవంబరు 1 నుండి నవంబర్ 30 వరకు అంతర్జాతీయ దత్తత మాసోత్సవాలు జరుపు కుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి రమణ మాట్లాడుతూ బాలల హక్కుల దినోత్సవం ఈ నెల 14వ తేదిన నిర్వ హించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాలల హక్కుల వారోత్సవాలను జరుపు కొంటున్నట్లు వివరించారు. జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అంతటా బాలల హక్కుల పై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బాలల జీవితంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో బాలల హక్కుల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 1 నుండి 30వ తేదీ వరకు అంతర్జాతీయ దత్తత మాసోత్సవాలు జరుపు కుంటున్నట్లు పేర్కొన్నారు. చట్ట బద్ధమైన పిల్లలు దత్తత పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దత్తత దివ్యాంగ పిల్లల్ని దత్తత ఇస్తున్నట్లు తెలిపారు. 0-18 సంవత్సరాల వరకు దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. దత్తత దేశంలో ఉన్న వారే కాకుండా ఇతర దేశస్థులు చట్ట బద్ధంగా తీసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల శాఖ సహాయ సంచాలకులు కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటలతో బోధించాలి : జిల్లా టీం డైటు లెక్చరర్ గౌరీశంకర్



విశాలాంధ్ర - కవిటి : ప్రాథమిక స్థాయిలోని విద్యార్థులకు ఆట పాటలతో బోధించాలని జిల్లా టీం డైటు లెక్చలర్ గౌరీశంకర్ అన్నారు. బుధవారం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమా వేశంలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి బోధించి వారిలోని నైపుణ్యాలను వెలికి తీయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ ఎస్.రామ కృష్ణ, డీఆర్పీ గోవింద్, సీఆర్ఎంటీ బి.తులసీదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర వర్సిటీ మహిళా జూడే పోటీలకు బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థులు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మధ్యప్రదేశ్లోని భోపాల్కు చెందిన ఎల్ఎన్సీటీ యూనివర్సిటీలో జరగనున్న సౌత్ వెస్ట్ అంతర వర్సిటీ మహిళా జూడో పోటీలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున పాల్గొనే క్రీడాకారిణిలను ఎంపిక చేశారు. వర్సిటీ అనుబంధ కళాశాలలకు చెందిన సీహెచ్ సాయికుమారి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, (శ్రీకాకుళం), వి.కావ్య (ప్రభ సత్య మహిళా కళాశాల, (శ్రీకాకుళం) ఈ పోటీల్లో పాల్గొనున్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకూ జరగనున్న ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులకు పి.షణ్ముఖ శ్రీను, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తరపున ప్రభుత్వ మహిళా కళాశాల కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణులను వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత బుధవారం అభినందించారు.

విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
కావాల్సిన ప్రాంతాలు :
సంప్రదించవలసిన నెం :
సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్
7569642555

విద్యార్థులకు, తల్లిదండ్రులకు 'అపార్' కష్టాలు

బర్త్ సర్టిఫికేట్ కోసం అప్పలు చేసి లంచాలు...
నిరక్షరాస్యులు వద్ద లేని ఆధార్ కార్డులు,సెల్ ఫోన్ లు.!

విశాలాంధ్ర - పలాస/మందస : జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్ వన్ స్టూడెంట్ గుర్తింపు కార్డు ఉండాలనే సంకల్పంతో 'అపార్' విధానాన్ని అమలు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రాథమిక హైస్కూల్,జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఒక గుర్తింపు నెంబరును కేటాయించడానికి చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియ భాధ్యతలను ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లకు ప్రభుత్వం అప్పగించింది. విద్యా విధానంలో సంస్కరణల్లో భాగంగా ఇటువంటి విధానం ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించినప్పటికి ఈ విధానం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు అనేక కష్టాలు అనుభవిస్తున్నారు.ప్రాథమిక, హైస్కూల్, కళాశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపాల్ లకు తీవ్రమైన ఒత్తిడి పెరిగిపోయి ఈ పనుల్లో నిమగ్నం కావడంతో విద్యార్థులకు పాఠాలు బోధించడం మానేశారు.విద్యార్థులు కూడా కాలక్షేపం కోసమే పాఠశాలకు కాలేజీలకు వెళ్తున్నారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'అపార్' విధానం వల్ల గ్రామాల్లో నివసిస్తున్న ఎస్.సి,ఎస్.టి తెగలకు సంబంధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎక్కువ శాతం మందికి ఆధార్, రేషన్ కార్డు లు పూర్తిగా లేవు ఈ తెగలతో పాటు ఇతర సామాజిక వర్గాల్లో కూడా అనేక మందికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేని పరిస్థితి నెలకొంది. నిరక్షరాస్యులైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన 30 శాతం మంది ప్రజలకు సొంత సెల్ ఫోన్లు లేని పరిస్థితులు ఉన్నాయి.సెల్ ఫోన్లు వినియోగం లేకపోవడానికి కారణం వీరికి ఆర్థిక వనరులు లేకపోవడంతో పాటు కఠిన పేదరికంలో మగ్గుతున్నావారే. 'అపార్' విధానంలో విద్యార్థుల బయోడేటా ఆన్ లైన్ చేయాలంటే పాఠశాలల యాజమన్యాలకు కష్టతరంగా మారింది.దీంతో ఈ విద్యార్థులు వివరాలు ఆన్ లైన్ జరిగే పరిస్థితులు పూర్తి గా కనిపించడం లేదు.పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ రిజిస్టర్ లోని వివరాలకు ఆధార్ కార్డు లోని వివరాల అడ్రస్ లకు తేడా ఉంది. తప్పులు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా విద్యార్థి పుట్టిన తేది తేడా అడ్మిషన్ రిజిస్టర్‌కు, ఆధార్ కార్డులో ఉన్న పుట్టిన తేదీ కి మధ్య తేడా ఉంది. జనన ధ్రువ పత్రాలు కూడా విద్యార్థుల్లో 40 శాతం మందికి లేవు.దీంతో వీరంతా జనన ధ్రువపత్రాలు కోసం తహశీల్దారు కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నారు. వీరికి ఆర్‌డిఓ కార్యాలయం నుంచి బర్త్ సర్టిఫికెట్ మంజూరు కావాల్సి ఉంది.జనన ధ్రువపత్రాలు పొందడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తహశీల్దారు కార్యాలయంకు కొంత మొత్తం లంచాలు చెల్లిస్తున్నారు. బయట అధిక వడ్డీలకు అప్పులు చేసి ఒక్కక్క బర్త్ సర్టిఫికెట్ కోసం 5000 చెల్లిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంలో మధ్య దళారులు దందా ఎక్కువగా కనిపిస్తుంది.మరో ప్రక్కవిద్యార్థి వారి తల్లిదండ్రుల ఆధార్ అడ్రస్,అడ్మిషన్ రిజిస్టరు ఒకేలా ఉంటే 'అపార్' ఆన్ లైన్ అవుతుంది.వీటిలో తేడా ఉంటే ఆన్ లైన్ జరగడం లేదు. అంతే కాకుండా సామాన్య ప్రజలు వద్ద పేదరికం వల్ల ఫోన్లు లేవు.అనేక కుటుంబాల్లో కుటుంబ గొడవలతో భార్య భర్తలు ఆధార్ కార్డులు చింపేసిన సంఘటనలు ,ఆధార్ కార్డులు దొంగలించడం వంటివి సంఘటనలు కోకొల్లలు. ఇటు వంటి కుటుంబాల్లో ఆధార్ కార్డులు పూర్తిగా లేవు. అనేక మంది విద్యార్థుల పేర్లు రేషన్ కార్డు లో నమోదు కాలేదు. కొత్త రేషన్ కార్డులు లేవు.దీంతో 'అపార్' విధానం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల లోనూ విద్యా సంస్థల్లో గందర గోళ పరిస్థితులు నెలకొన్నాయి .అడ్మిషన్ రిజిస్టర్ కు ఆధార్ కు మధ్య తేడా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు క్యూ కదుతున్నారు.అనేక మంది పిల్లలు వారి బంధువుల ఇళ్లల్లో ప్రభుత్వ వసతిగృహాల్లో ఉండి చదువుతున్నారు.ఇటువంటి పిల్లల తల్లిదండ్రులు ఉపాధి కోసం కూలీ పనులకై ఇతర రాష్ట్రాల్లో నివసిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి 'అపార్' విధానంతో కష్టాలు పాలవుతున్నారు.దీనిని సులభతరం తరం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఒడియా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కవిటి : ఉత్తరాంధ్ర జిల్లాలో చదువుతున్న ఒడియా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కు ప్రభుత్వ విప్ అశోక్ తో కలసి అపోట రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భాస్కర పాడి,బృందావన్ దొళాయిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12 వేల మంది. ఒడియా విద్యార్థులు చదువుతుంటే 450 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఒడియా మాధ్యమం కొనసాగాలంటే ఉపాధ్యాయులను నియమించి,ఒడియా విధ్యను బ్రతికించాలని వేడుకున్నారు. విద్యార్థులు ఉన్న ప్రథమికోన్నత పాఠశాలలకు సబ్జెక్టు ఉపాధ్యాయులను కేటాయించాలని కోరారు. 3కి.మి. పరిధిలో ఉన్నత పాఠశాలలు లేని ఒడియా ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగించి,30 మంది విద్యార్థులు ఉన్న 6 నుండి 8 వ తరగతి గల ప్రాథమి కోన్నత పాఠశాలకు 6 గురు సబ్జెక్ట్ ఉపాధ్యాయులను కేటాయించాలని, సి.బి.ఎస్ సి పాఠశాలలో చదువుతున్న ఒడియా విద్యార్థులకు 6 నుండి10 వ తరగతి వరకు ఒడియా మాధ్యమంలో బోధన కోనసాగించాలని, ఏపీ మోడల్ స్కూల్లో ప్రథమ భాష ఒడియా లాంగ్వేజ్ చదువుకునే అవకాశం కల్పించాలని, వమ్మరవల్లి డైట్ కళాశాలలో ప్రత్యేకంగా ఒడియా అభ్యర్థుల కొరకు కొన్ని సిట్లు కేటాయించాలని, ఒడిశాలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న పేద ఆంధ్ర ఒడియా విద్యార్థులకు ఫిజ్ రీఅంబర్స్ మేంట్ కల్పించాలని, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ పరీక్షలు ఒడియా మాధ్యమంలో నిర్వహించాలని,కనిసం 50 మంది ఒడియా విద్యార్థులు ఉన్న ఒడియా ప్రాథమిక పాఠశాలను ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా తీర్చిదిద్దాలని,17 ఒడియా లాంగ్వేజ్ పండిత్ పోస్టులు ఉన్నతి కరణ చేసి ఒడియా పండితులకు పదోన్నతి కల్పించాలని, పదోన్నతి ద్వారా రెగ్యులర్ ఉత్తరాంధ్ర ఒడియా డి.ఐ. పోస్టును భర్తీ చేయాలని,విద్యార్థుల సంఖ్య తో నిమిత్తం లేకుండా ప్రతి ఒడియా ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఎస్.జి.టీ లను నియమించాలని,201 మంది విద్యార్థులు ఉన్న ఒడియా పాఠశాలలో 2వ స్కూల్ అసిస్టెంట్ గణితం,ఆంగ్లం మరియు ఒడియా లాంగ్వేజ్ పోస్టులను కేటాయించాలని అలాగే ఇంటర్మీడియట్ చదువుతున్న ఒడియా విద్యార్థులకు స్పెషల్ ఫిజ్ మినహాయింపు ఇవ్వాలని, ఒడియా అధ్యపక పోస్టులు మంజూరు చేయాలని, ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాలు ఒడియా మాధ్యమంలో అనువాదించి పంపిణీ చేయాలని, ఒడియా లాంగ్వేజ్ సిలాబస్ మార్చాలని తెలిపారు. ఒడియా లాంగ్వేజ్ పండితులను ఉన్నతీకరణ చేసి పదోన్నతలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీఎంకు 'పేట' సమస్యలు వివరించిన ఎమ్మెల్యే, బగ్గు

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడుకు బుధవారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి వివరించారు. అమరావతిలోని వెలగపూడిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ గత ఐదేళ్ళలో నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా వుందని, గత 2014వ సంవత్సరంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు చేసే పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయని తెలిపారు. సాగునీటి రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి, పోలాలకు సాగునీటిని అందించే సాగునీటి కాలువలు, చెరువులు జంగిల్‌తో నిండి ఉన్నాయన్నారు. అలాగే చెరువుల్లో, నరసన్నపేట బ్రాంచ్ కెనాల్‌లో గుర్రపుడెక్క పేరుకు పోయిందని, చెరువులకు చెందిన కల్వర్టుర్లు శిధిల మయ్యాయని తెలిపారు. పట్టణంలో రాజుల చెరువు పరిస్థితి అత్యంత దయనీయంగా తయా రైందని, అధికంగా వర్షాలు పడితే నియోజక వర్గంలోని పోలాకి మండలంలో శివారు భూములు వరద నీటిలో మునిగి పోతున్నాయని, వరదనీరు నిల్వ ఉండకుండా సముద్రంలోకి వెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాక వంశధార నదికి కరకట్టల నిర్మాణం ఒక కలగానే మిగిలిపోయిందని, నదికి ఇరువైపులా కరకట్టలు నిర్మాణం చేసినట్లయితే వరద అధికంగా వచ్చినా జలుమూరు, నరసన్నపేట, పోలాకి మండలాల్లో వ్యవసాయ భూములు ముంపుకు గురికా వన్నారు. సారవకోట మండలానికొస్తే రంగ సాగరం అభివృద్ధి చేసి, మినీ రిజర్వాయర్ నిర్మాణం చేసినట్లయితే రైతాంగానికి ఖరీఫ్, రబీ సీజన్‌లో పంటలు పుష్కలంగా పండే అవకాశం వుందన్నారు. అంతేకాక సారవకోట పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజానీకానికి త్రాగునీటి సమస్య ఉందన్నారు.

భూ సమస్యల పై గ్రామసభ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో తొలుసురుపల్లి గ్రామంలో రీసర్వే లో భూ సమస్యల పై గ్రామసభ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో రీసర్వే లో తప్పులను సరి చేసుకునే అవకాశం ఉందని రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నూక కనకారావు, మాజీ సర్పంచి గునా వేణుగోపాలరావు, హనుమంతు ఆనందరావు,పైడి మార్కండేయులు, బగాది రామకృష్ణ, ఏబీవీపీ ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ సిగిలిపల్లి మదన్ కుమార్, విఆర్‌ఓ గున్న కోటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ ఎచ్చెర్ల మండల హెడ్క్వార్టర్స్ ఫీడర్, ఎచ్చెర్ల, అనమిత్ర టౌన్షిప్, ఎస్ఎంపురం పాఠశాలకు గురువారం అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పి.యోగీశ్వరరావు బ ధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ నిరంతర సరఫరాలో భాగంగా తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిం చేందుకు విద్యుత్ సరఫరాను ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

లోక్అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి సహకరించండి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్ తేజ చక్రవర్తి

విశాలాంధ్ర - టెక్కలి : డిసెంబర్ 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని ఎక్కువ కేసులు రాజీకి అందరూ సహకరించాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్ తేజ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కోర్ట్ ఆవరణంలో టెక్కలి కోర్టుల పరిధిలో గల టెక్కలి, మెళియాపుట్టి, నందిగాం పోలీసు అధికారులుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన వీలైనన్ని ఎక్కువ క్రిమినల్ కేసులు పరిష్కరించేందుకు పోలీసు అధికారులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి మరియు టెక్కలి ఎక్సయిజ్ పోలీసు స్టేషన్స్‌కి సంభందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక అభివృద్ధికి కృషి : టీడీపీ నాయకులు డొక్కరి శంకర్

విశాలాంధ్ర - పలాస : ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని.. ఎదురు చూడకుండా తన వంతు బాధ్యతగా సమాజానికి ఎంతో కొంత సహాయ పడాలనే దృక్పథం ఆ యువ నాయకుడు మనసులో ఉద్భవించింది. వెను వెంటనే కార్యరూపం దాల్చింది. తన భార్య డొక్కరి తులసి ప్రాతినిధ్యం వహించిన 30వ వార్డు పరిధిలో గల స్మశాన వాటిక అభివృద్ధికి కార్యోన్ముఖునిగా చేసింది. మొదటగా తన వంతు సహాయం కింద పది లక్షల రూపాయలు కేటాయించిన 30 వ వార్డు ప్రతినిధి, టీడీపీ నాయకులు డొక్కరి శంకర్ మరి కొంత మంది సహాయానికి అర్థించారు. బుధవారం జెసిబి, మూడు ట్రాక్టర్లు సహాయంతో పనులు ప్రారంభించారు. దీనితో పాటు ప్రసిద్ధి చెందిన దేకురుకొండకు జేసీబీతో రహదారిని ఏర్పాటు చేశారు. శంకర్ అభ్యర్థన మేరకు స్మశాన వాటిక అభివృద్ధి కోసం ప్రముఖ వ్యాపారస్తుడు మల్లా కృష్ణారావు, దొంకాన సింహాచలం, రాజం కుర్మారావ్, ముద్దపు ఈశ్వరరావులు కూడా ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారని, ఇంకా ఎవరైన స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఆర్థిక సాయం చేయాలనుకునేవారు వార్డ్ ప్రజలను సంప్రదించాలని శంకర్ కోరారు.

బయో మెడికల్ వృధాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో బయో మెడికల్ వృధాల భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ బి.లక్ష్మణరావు చేతుల మీదగా శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విషయం అందరికీ తెలిసినదే. ఆ సమయంలో బయో మెడికల్ వృధాల పారబోయడానికి స్థలం లేదని వైద్య అధికారులు తెలిపారు. దానికి మంత్రి ఆస్పత్రిలో వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి బయో మెడికల్ వృధాల భవనానికి స్థలాన్ని కేటాయించారు. అందులో భాగంగానే నేడు ఆ స్థలంలో భవన నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

శాఖ గ్రంధాలయ అభివృద్ధికి కృషి : ఎంపీడీవో వసంత కుమార్

విశాలాంధ్ర - పలాస : స్థానిక శాఖ గ్రంధాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పలాస మండల అభ్యుదయాధికారి కె.వసంత్ కుమార్ అన్నారు. 57వ గ్రంధాలయ వార్షికోత్సవ ముగింపు సందర్భంగా బుధ వారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాల వలన విజ్ఞానం పెరుగుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వారం రోజులు పాటు గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి 1.శ్రీనివాసరావు, 2.సత్యం, ఈవోపీఆర్డి వైకుంఠరావు, గ్రంథాలయ అధికారి వై.రాంబాబు, పాఠకులు హేమంత్, ఎస్.కె.కైలాష్, భాగ్యలక్ష్మి పద్మ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత కంటి వైద్యశిబిరం



విశాలాంధ్ర - మందస : జిల్లా అందత్వ నిర్మూలన సంస్థ సౌజన్యంతో మందస భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారు మందసలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. శిబిరంలో కంటి వైద్య సహాయకులు అక్కురాడ కావ్య 96 మందికి కంటి పరీక్షలు చేయగా 48 మందికి కంటి ఆపరేషన్లుకు ఎంపిక చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జీ టి.రామారావు, శ్రీభగవాన్ సత్యసాయి బాబా సేవా సమితి కన్వీనరు వూన ఈశ్వరరావు, వడ్డి అప్పారావు, జోనల్ ఇన్‌చార్జీ బైరాగిలు పాల్గొన్నారు.

కృష్ణదాస్ చొరవతోనే 'ప్రభుత్వాసుపత్రి' రూపుదిద్దుకుంది

ఎంపీపీ ఆరంగి మురళీధర్

విశాలాంధ్ర - నరసన్నపేట : మాజీ డిప్యూటీ సిఎం, జిల్లా వైసీపీ అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ చొరవతోనే పట్టణంలో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి రూపుదిద్దుకుందని ఎం.పి.పి, ఆరంగి మురళీధర్ అన్నారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్‌తో పాటు జెడ్పీటిసి ప్రతినిధి, చింతు రామారావు, సుడా మాజీ చైర్మన్ ప్రతినిధి, కెసిహెచ్‌బి.గుప్తా మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు వల్లివేయటం ఎమ్మెల్యే, రమణమూర్తికి తగదని, వాస్తవాలు నరసన్నపేట ప్రజానీకానికి తెలుసునని తెలిపారు. వంద పడకల ఆసుపత్రిని తానే అభివృద్ధి చేశానని చెప్పుకోవటం హాస్యాస్పదంగా వుందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే, కృష్ణదాస్ చొరవతోనే కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల ఆసుపత్రిగా మార్చారని, అంతేకాక ఆసుపత్రిలో కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు కృష్ణదాస్ చలవేనన్నారు. అలాగే పట్టణంలో ఇండోర్ స్టేడియం అవసరమనే ఆలోచన కృష్ణదాస్‌దేనని, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు, బిల్లులు మంజూరు చేయించారన్నారు. ప్రస్తుతం గోపాలపెంట ఇసుక రీచ్ నుండి ఎమ్మెల్యే బంధువులే రాత్రికి రాత్రి వందల కొలది ఇసుకను లారీలు అక్రమంగా దోచుకుపోతున్నారని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో మద్యం సిండికేట్ వ్యాపారం, బెల్ట్ షాపుల నిర్వహణ, ఎమ్మెల్యే బంధువులు చేస్తున్నారని అన్నారు. నరసన్నపేట పట్టణం వైసిపి పాలనలో అభివృద్ధి చెందిందని, సెంట్రల్ లైటింగ్, రహదారి విస్తరణ, ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నిర్మాణం, ఇంటర్నల్ రోడ్స్ అభివృద్ధి కృష్ణదాస్ హాయాంలో చేశారన్నారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పినంత మాత్రాన, వాస్తవాలు కళ్ళకు కట్టినట్లుగా కనబడుతున్నాయని, ఇప్పటికైనా ఎమ్మెల్యే, రమణమూర్తి అబద్ధాలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, రాజాపు అప్పన్న, బగ్గు రమణయ్య, బొబ్బాది ఈశ్వరరావు, కోటిపల్లి శ్రీనివాసరావు ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలంలోని జగతి ఫీడర్లోని లైన్ మెయిన్ కనెక్షన్ మరియు ఇంటర్మీడియ విద్యుత్తు స్తంబాలు ఫ్రొవైడ్ వేయు నిమిత్తం జగతి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు గురువారం ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 3 గంటల వరకు గృహ మరియు వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని వలాస విద్యుత్తు శాఖ ఈఈ జి.యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలి కోరారు.

యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జగదీష్‌కు సన్మానం

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా రావివలస పంచాయతీ చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన ఇప్పిలి జగదీష్ యాదవ్ నియమితులు కావడంతో యాదవ సంఘం నాయకులలో సంతోషం వ్యక్తం అవుతుంది.ఈ సందర్భంగా బుధవారం వలాస నియోజకవర్గానికి చెందిన యాదవ సంఘం నాయకులు జగదీష్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోడగల కామేశ్వర రావు యాదవ్, దాసరి తాతారావు, వంకల కూర్మారావు, సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి, బద్రి గోపాల్, నప్ప మన్మథరావు, కిక్కర ఢిల్లీ రావు, కిక్కర బాల, కొరికాన శంకర్, కోరికాన వైకుంఠరావు, మురపాల నాగరాజు, బొండట రాజు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని హెల్త్ క్లినిక్ భవనం

విశాలాంధ్ర - నందిగాం : మండలం రథజన బొడ్డపాడు గ్రామంలో గత ప్రభుత్వం హెల్త్ క్లినిక్ భవనం నిర్మించింది. కానీ ఇంత వరకు అది ప్రారంభానికి నోచుకోలేదు ఆ హెల్త్ క్లినిక్ కి వైద్యులు కానీ ఏఎన్‌ఎంలు కానీ ఎప్పుడు వస్తారా? అని ఆ గ్రామస్తులే కాకుండా చుట్టుపక్క గ్రామాలకు చెందిన వారు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా హెల్త్ క్లినిక్ భవనం ప్రారంభించాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఆ భవనానికి విద్యుత్తు, వాటర్ సదుపాయం లేకపోవడంతో ప్రారంభించలేదని నౌగాం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్ర వైద్యరాలు అంజలి పేర్కొన్నారు.

నేడు రగ్బీ జిల్లా జట్లు ఎంపిక..

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు శ్రీకాకుళం జిల్లా జట్టు ఎంపికలు గురువారం ఉదయం 9 గంటల నుండి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అండర్ 12 (ఇయర్స్ బాలురు, బాలికలు) కు నిర్వహిస్తున్నట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంకన రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పొన్నాడ పారతీశం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో జిల్లా జట్టుకు ఎంపికైన వారు వచ్చేనెల ఒకటి, రెండు తేదీలలో జరుగునున్న ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఛాంపియన్షిప్ నెల్లూరు జిల్లా కావలిలో పాల్గొన్నట్లు తెలియజేశారు. ఈ ఎంపికలో డేట్ అఫ్ బర్త్ 2012, 2013,2014, సంవత్సరాల మధ్యలో ఉండాలని, కాబట్టి క్రీడాకారులు ఆధార్ కార్డ్, డేట్ ఆఫ్ బర్త్ ధ్రువీకరణ పత్రాలుతో తప్పనిసరిగా ఎంపికకు హాజరుకావాలని తెలిపారు. మరిన్ని విషయాలు తెలుసుకోవాలంటే శ్రీకాకుళం జిల్లా రగ్బీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాడాన నారాయణరావు మొబైల్ నెంబర్ 8500007272, 7842423423 కు సంప్రదించాలని కోరారు.

మామిడిపల్లిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - సోంపేట : తాళభద్ర, మామిడిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్య క్రమం మండల వ్యవసాయ అధికారి బుధవారం నిర్వహించారు. ముందుగా తాళబద్రలో సూరాడ చంద్రమోహన్‌తో కలసి ఉగ్రపల్లి కృష్ణారావు, భిన్నాల జగన్నాథం, రౌతు కృష్ణారావు. రైతులకు రబి పంటకు వేరుశనగ విత్తనాలు రాయితీపై సరఫరా చేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రాయితీ విత్తనాల సరఫరా, ఖరీఫ్ ధాన్యం కొనుగోలు, జీడి పంటల బీమాపై చర్చించారు. మామిడిపల్లిలో వర్షాధార వరిసాగు కంకి దశలో నీటి ఎద్దడి వలన పంటలు నష్టపోతున్నాయని తెలియచేయగా వంతకోత ప్రయోగాలతో పంటల బీమా అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్రపల్లి శారద, వ్యవసాయ సహాయకులు సాయి, పూజ పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - కవిటి : వరి పంట సాగులో రైతులు యాజమాన్య పద్ధతుల పాటించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం కారాపాడు, బెలగాం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకు జగన్మోహన్ రావు మాట్లాడుతూ రబీ కి కావలసిన రాగి, మినుము, పెసర పంటల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు. గ్రామ రైతులు వ్యవసాయాంత్రికరణ కోసం ఆయిల్ ఇంజన్లు, స్ప్రేయర్లు అవసరమని తెలియజేశారు. రైతులకు అవసరమయ్యే యాంత్రికరణ పనిముట్లు వివరాలను ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టి సబ్సిడీ వచ్చిన వెంటనే తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అమూల్య, గ్రామస్తులు బుగత వాసుదేవ రెడ్డి, కోళ్ల రేలంగి, కొయ్యదాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించండి : ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా

విశాలాంధ్ర - మెలియపుట్టి : విద్యార్థి దశ నుండే విద్యతోపాటు ఆటపాట అన్నింటిలో ముందుండేలా, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా పదిమందికి ఆదర్శంగా ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ వండా అన్నారు. శాఖగ్రంథాలయ అధికారిని అనురాధ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో గల స్థానిక గ్రంధాలయంలో ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పాఠ్యాంశాలతోపాటు గ్రంథాలయాలలో పుస్తక పఠనాన్ని అలవర్చుకొని తద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖధికారులు దేవేంద్రరావు, పద్మనాభం, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, నలంద ప్రిన్సిపల్ ప్రతాప్, తదితరులు అనేక అంశాలను విద్యార్థులకు తెలియపరిచారు. విద్యాశాఖధికారులు దేవేందరరావు, పద్మనాభంలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మూఢనమ్మకాలను ఎవరూ నమ్మవద్దని కొన్ని ప్రయోగాలు చేసి చూపించారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ వద్దు పుస్తకమే ముద్దని పి. రమేష్ బాబుఅన్నారు., జడ్పీహెచ్. ఎస్. ప్రధానోపాధ్యాయులు గణపతిరావు, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జె.జె.ఎస్. ప్రతాప్ మాట్లాడుతూ గ్రంథాలయాలలోనున్న పుస్తకాలలో పోటీతత్వానికి సరిపడే పుస్తక పఠనాన్ని ఇప్పటినుండి అలవర్చుకోవాలన్నారు. మహిళా పోలీస్ భారతి, స్థానిక గ్రంథాలయ అధికారిని అనురాధ, ఉపాధ్యాయులు శాంతకుమారి, నీలిమ, నమిత బరోడా, యువత ప్రియాంక, ధనుంజయ్, విద్యార్థులు, రీడర్స్, సహాయకురాలు హేమలత తదితరులున్నారు. అనంతరం ఇటీవల కాలంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం గావించారు. వ్యాసరచన సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి వి.కావరి, కేజీబీవీ పాఠశాల, క్యారం బాక్స్ లో ద్వితీయ బహుమతి బండారు దినేష్, తృతీయ బహుమతి ఎల్. ఉష కేజీబీవీ, చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి కృష్ణ ప్రధాన్, ద్వితీయ బహుమతి జి సంధ్య, తృతీయ బహుమతి మమత ప్రధాన్, రంగవల్లికలలో ప్రథమ బహుమతి జి.మౌనిక ద్వితీయ బహుమతి జి. కావ్య తృతీయ బహుమతి ఎస్. కావ్య, జూనియర్స్ విభాగంలో జి.యోగప్రియ, గాయత్రి, లావణ్య, చంద్రలేఖ, నిహారిక, కృపారాణి, తదితరులున్నారు.

డ్రోన్‌తో బహిరంగంగా మద్యం సేవించేవారిపై నిఘా

శ్రీకాకుళం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శ్రీకాకుళం పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల డచ్ బంగ్లా, దమ్మల వీధి, కంద్రి వీధి, కంపోస్ట్ కాలనీ , ఎపి హెచ్బి కాలనీ, వాంబే కాలనీ, మంగువారి తోట, గుజరాతీ పేట పాత బ్రిడ్జి పరిసరాలు నది పరీవాహక ప్రాంతాలు తోపాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

గంజాయి అక్రమ రవాణపై ప్రత్యేక దృష్టి : జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ప్రజల జీవితాలను, యువత భవిష్యత్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న మాదక ద్రవ్యాలు, నిషేధిత మత్తుపదార్థాల అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. డిఎస్పీ వెంకట అప్పారావుతో కలిసి వచ్చిన ఎస్పీని ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, పట్టణ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు ఈ.చిన్నంనాయుడు, శ్రీనివాస్‌లు స్వాగతించగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. స్టేషను ప్రాంగణాన్ని, పోలీసు స్టేషనులోని గదులను, ప్రాపర్టీ రూం, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసు స్టేషనులోని ముఖ్యమైన రికార్డులు, కేసు ఫైల్స్ ను తనిఖీ చేసి ముఖ్యమైన కేసులు దర్యాప్తుపై ఆరా తీసి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ స్పాట్స్‌కు ఇరువైపులా కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాలు తరుచూ జరుగుటకు గల కారణాలను అన్వేషించి, స్పీడు బ్రేకర్లు, స్టాపర్లను ఏర్పాటు చేయాలన్నారు. సైబరు మోసాలపై నమోదైన కేసులు నమోదు తదనంతరం చేపట్టిన చర్యలు ఆరా తీసి నిందితుల బ్యాంకు అకౌంట్స్‌లో ఫ్రీజ్ అయిన నగదును తిరిగి బాధితులకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, సంకల్పం పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను ప్రజలకు, యువతకు వివరించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం సరిహద్దు ప్రాంతంలో పురుషోత్తపురం చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి వాహనాల తనిఖీల సరళిని, సిబ్బంది విధి నిర్వహణ తీరును పరిశీలించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణాకు అవకాశం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయిని సమూలంగా నిర్మూలించే దిశగా జరుగుతున్న ప్రయత్నాల ఆవశ్యకతను ప్రజలు పోలీసులు గమనించాలని, ఆ దిశగా సిబ్బంది పూర్తి నిబద్ధతో వ్యవహరించాలని అన్నారు.

ఆహార పదార్థాలపై కరువైన నిఘా... అందిన మామూళ్లతో అధికారులు

విశాలాంధ్ర - జలుమూరు : చాలా ప్రాంతాల్లో రోజురోజుకు వ్యాపారాలు పెరుగుతున్న వ్యాపారులు వినియోగదారులకు అందించే పదార్థాలు, వస్తు సామాగ్రిపై కనీసం తనిఖీలు సంబంధిత శాఖ అధికారులు చేపట్టడం లేదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. గతంలో ప్రతి నెల లేదా 15 రోజులకు ఒకసారి అయినా గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పలు వ్యాపారులపై ఇటు ఫుడ్ ఇన్స్పెక్టర్ అటు వాణిజ్య పనులు శాఖ తనిఖీలు నిర్వహించేవారు. తప్పు జరిగితే కేసులు పెట్టి అపరాధ రుసుము వేసేవారు కనీసం ఒక్కొక్క గ్రామంలో పెద్ద దుకాణాల్లో కూడా వివిధ వస్తువులు కల్తీ జరుగుతుందని విమర్శలు ఉన్నాయి. ఇక వీధుల్లో వివిధ రకాల పిండిలతో తయారు చేసే వస్తువుల్లో ఎంత కల్తీ ఉందో వ్యాపారులకే తెలియని పరిస్థితిలో ఉంది. వీటి వలన వినియోగదారులు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు నిర్వహించేటప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న వినియోగదారులకు సమాచారం అడిగి తెలుసుకుంటే బాగుంటుందని పలువురు సూచించారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - టెక్కలి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా వారం రోజులుగా మండలంలో స్థానిక సంభాన వీధిలో ఉన్న శాఖ గ్రంథాలయంలో వివిధ కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. గత 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శాఖా గ్రంథాలయ పుస్తకధాత హై స్కూల్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి మోహన్రావు, గ్రంథాలయ అధికారిని బి.రుపవతి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో ఎంతో విలువైన పుస్తకాలు ఉన్నాయని, వాటి ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు వినియోగించడం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ త్రివేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు, అమ్మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెంతొరియాలకు న్యాయం చేయాలి : ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటీ : ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల్లో ఉన్న 25 వేల బెంతొరియా కుటుంబాలకు కులధ్రువీకరణ పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు బుధవారం శాసన మండలిలో తెలిపారు. స్పెషల్ మెన్షన్ అవర్లో ఆయన ఈ అంశాన్ని మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుండి ఎస్టీలగా గుర్తింపు పొందిన బెంతొరియాలు ప్రస్తుతం సామాజిక వర్గ సమస్యలతో (కులధ్రువీకరణ పత్రాలు లేక) సతమతమవుతున్నారు. వీరంతా ఏ కులానికి, ఏ ప్రాంతానికి చెందినవారో అధికారికంగా వారికే తెలియదు. గతంలో ఆ కులానికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంతో పలువురు ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం వారికి కుల ధ్రువీకరణ పత్రాలు లేక వారి పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైనదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వారికి కులధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరారు. 380 రోజులుగా బెంతొరియా పౌరులు కవిటి మండల కేంద్రంలో రిలే దీక్షలు చేస్తున్నారు. వారి సమస్యను పరిష్కరించాలని కౌన్సిల్ చైర్మన్ మోషేన్ రాజును కోరారు.

హైస్కూల్‌కు రక్షణగోడ లేక విద్యార్థులకు రక్షణ కరువు

విశాలాంధ్ర - జలుమూరు : మండలం చల్లవానిపేట జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్‌కి రక్షణ గోడ లేక విద్యా ర్థులకు రక్షణ కరువవుతుందని అనేక విమర్శలు వినిపి స్తున్నాయి. పాతపట్నం నరసన్నపేట ప్రధాన హైవే పక్కనే ఉన్న ఈ హైస్కూల్‌కు గోడ లేనందున స్కూలుకు వెళ్లేటప్పుడు బయటకు వచ్చేటప్పుడు ఏ క్షణాన్ని ఏ ప్రమాదం జరుగు తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరీక్ష కేంద్రం ప్రత్యేక హై స్ల్ గా గుర్తింపు ఉన్నప్పటికీ కనీస రక్షణ కూడా లేకపోవడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. మారుమూల గ్రామాల హైస్కూల్ కు పక్కా రక్షణ గోడలు ఉన్న ఈ రోజుల్లో ప్రధాన హైవే పక్కనే ఉన్న ఇటువంటి హైస్కూల్ కు ప్రభుత్వం అధికారులు పరిశీలించి తక్షణమే రక్షణ కూడా మంజూరు చేయాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కవిటీ : కవిటి కాలనీలో నివాసం ఉంటున్న పొట్టి.ముత్యాలు గుండే మరియు కిడ్నీ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో వైద్యం చేయించుకునేందుకు స్తోమత లేని విషయాన్ని తెలుసుకున్న కవిటి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఆమెకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్,ఆరంగి.మధు, పొల్లాయి. లక్ష్మణమూర్తి, వజ్జ రంగారావు, బి.రవి, తెప్పల మోహనరావు, జ్ఞానానందస్వామి, పి.సింహాచలం, గొరకల రామారావు, గేదెల ప్రకాష్, నెయ్యిల జానకి రామ్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మశ్రీ డాక్టర్ ఎస్ చంద్రమౌళి గురు స్వామి దంపతులు రాక

విశాలాంధ్ర - పోలాకి : బ్రహ్మశ్రీ డాక్టర్ ఎస్ చంద్రమౌళి గురు స్వామి దంపతులు పోలాకిలో వెలసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు సోమవారం జరుగు ఉత్తరా నక్షత్రం సందర్భంగా స్వామివారి మూల విరాట్ అఖండ దీపారాధన మండపారాధన తదితర కార్యక్రమాలు జరిపించేందుకు వస్తున్నట్లు అర్చకులు శ్రీ మామిడి రామశర్మ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఇటు వంటి కార్యక్రమానికి యావన్మంది భక్తులు విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఆయన తెలిపారు.

దాసరికి పదవి పట్ల హర్షం

విశాలాంధ్ర - సోంపేట : జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దాసరి రాజు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ పదవి పట్ల సోంపేట జనసేన పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోంపేటలో బుధవారం దాసరి రాజుకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేతలు బీన ప్రదీప్, బొమ్మిడి తేజ, ఆనింగి గణపతి తదితరులు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ పటిష్టతకు విశేషంగా కృషి చేసిన రాజుకు కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని అన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - నందిగాం : నందిగాం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకులు ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జరుగుచున్న గ్రంథాలయ వారోత్సవాల బుధవారంతో ముగిశాయి. గత వారం రోజులుగా ఆటల్లో పాల్గొన్న విద్యార్థులకు గెలుపొందిన వారికి ఎం ఈ ఓ 2 చిన్నారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్నాగుల హరిబాబు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : బాల్య వివాహాలతో పలు అనర్థాలని ఐసీడీఎస్ సీడీపీవో డి.పాపినాయుడు అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల నష్టాలు, దత్తత ప్రక్రియపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ ఐసీడీఎస్ సిబ్బంది, జిల్లా బాలల రక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

నౌపడాకు స్వచ్ఛమైన తాగునీటిని అందించండి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలము నౌపడా పంచాయతీ కి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఈ. ఈషాన్ భాష కు నౌపడ తెదేపా యువ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి కోరారు. నౌపడా పంచాయతీ లో 8 వేలు జనాభా పైగా నివసిస్తున్నారని, ఇప్పటికి తాగునీరు అందక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నౌపడ, సీతానగరం, కుర్మానాధపురం, పాలవాణిపేట, జగన్నాధపురం గ్రామాలకు తాగునీటి నందించి శాశ్వత సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

కవిటి ఎస్ఐగా రవి వర్మ

విశాలాంధ్ర - కవిటీ : కవిటి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా రవి వర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ కె.రాము టెక్కలి మండలంకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో విజయనగరంలో జీఆర్పీలో పని చేస్తున్న రవి వర్మను కవిటి మండల ఎస్ఐగా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో క్రమ్ రేటు తగ్గించేందుకు మరియు ఒడిషా సరిహద్దులో ఎటువంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విభిన్న ప్రతిభా వంతులు ఉన్నత శిఖరాలు అందుకోవాలి

జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అన్ని రంగాల్లో విభిన్న ప్రతిభా వంతులు రాణించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు అన్నారు. విభిన్న ప్రతిభా వంతులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలనే ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షించారు. డిశంబరు 3వ తేదీన జరుగనున్న ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి విభిన్న ప్రతిభా వంతుల ఆటల పోటీలను ఆర్ అండ్ బి డచ్ భవనం వద్ద ఆయన బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలోను, క్రీడా రంగంలోను ఎవరికీ తీసిపోరని, ప్రతిభకు ఏదీ అడ్డురాదని చెప్పారు. ప్రతిభావంతులకు ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు. అందరూ క్రీడల్లో పాల్గొనాలని, ఆటలలో మీ ప్రతిభను కనబరచాలన్నారు. మీలో ఉన్న తెలివితేటలు సద్వినియోగం చేసుకొని, తెలివితేటలకు తోడు ఉన్న రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. దీనిపై అందరూ చైతన్యవంతులు కావాలన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఎడి మాట్లాడుతూ డిశంబరు 3వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం రోజు వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విభిన్న ప్రతిభా వంతులకు బహుమతులు అందజేస్తామన్నారు. బాలురు, బాలికలు 6 నుండి 15 సంవత్సరాల వయసు గల వారికి, 15 సంవత్సరాల పైన సహాయకులతో నడక, షార్ట్ ఫుట్, డిస్కస్ త్రో, చెస్, పాటల పోటీలు, కేరమ్స్, క్రికెట్, జావెలెన్ త్రో, ట్రై సైకిళ్లు, తదితరమైన ఆటలలో పోటీలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, డ్వామా పిడి సుధాకర్, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, డియస్డిఓ, సెట్ శ్రీ సిఇఓ ప్రసాదరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, బాలల హక్కుల సంరక్షణ అధికారి రమణ, నైపుణ్యాభివృద్ధి అధికారి సాయి కుమాం పాల్గొన్నారు.

పాడిరైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

పశుసంవర్ధక శాఖ అధికారి లక్కినేని కిరణ్

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి: వ్యవసాయ అను బంధరంగంగా పేరొందిన పాడిపరిశ్రమపై (పశువుల పెంపకంతో) రైతులు ప్రధానంగా ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామ/పట్టణ నవీన కరణలో భాగంగా వ్యవసాయం ఆధునికీకరణ చెందుతున్న పరిస్థితుల్లో సాగు చేయు భూమి విస్తీర్ణం తగ్గుతుంది. అలాగే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఎక్కువగా పాలు మరియు పాల ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతూ వస్తుంది. ఎక్కువ పాలు ఇచ్చే సంకరజాతి పశువులకు గిరాకీ ఎక్కువగా ఉంది. అయితే ఈ సంకరజాతి ఆవులు ఎక్కువగా పాలు ఇచ్చినప్పటికీ వీటి పెంపకంలో, పునరుత్పత్తిలో సరైన యాజమాన్య పద్ధతులు మరియు మెలుకువలు పాటించకపోతే జీవక్రియ రుగ్మతలకు గురికాబడి పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది. అంగడిలో పాల ఖరీదు తగ్గుతుంటే పశువుల దాణా/మేత ఖర్చు రోజురోజుకీ పెరుగుతూ వస్తుంది. పశుగ్రాసాలను పెంచటం ద్వారా పాడి రైతు లు సమర్థవంతంగా పాడి పరిశ్రమని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లగలరు. పశు గ్రాసాలలో ఖనిజ లవణాలు, మాంసకృత్తులు, పిండిపదార్థాలు మొదలగు పోషకాహార విలువలు కలిగి ఉండటం వలన, పశువులకు ఇవి మేపడం ద్వారా పాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. ఈ పసుగ్రాసాల పెంపకం ద్వారా కొంతవరకు దాణా ఖర్చు కూడా తగ్గుతుంది, పాడి రైతుకి ఆర్థిక భారం కూడా తగ్గించవచ్చు. అందుకని దీనిలో భాగంగానే మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కన్వర్జన్సీ పద్ధతిలో పశుసంవర్ధక శాఖ మరియు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా బహువార్షిక పశుగ్రాసాల సాగుని ప్రోత్సహించటం కోసం ఒక సంవత్సరముపాటు సాగు ఖర్చులను ఇవ్వుటకు నిర్ణయించుకుంది. ఇందులో భాగస్వామి అయితే పాడిపరిశ్రమను (డెయిరీ)సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు, పైగా పాల ఉత్పత్తిని పెంపొందించవచ్చని పశు సంవర్ధక శాఖ అధికారి లక్కినేని కిరణ్ అన్నారు.

పథకం వివరాలు:

ఎస్సీ/ఎస్టీ/చిన్న/సన్నకారు రైతులు అర్హత కలిగినవారు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సహాయంతో గ్రామసభ తీర్మానం పొందుపరిచి అప్లికేషన్ ను ఇవ్వాలని, ఈ పథకం పరిధిలోకి వచ్చే పాడిరైతులు వ్యక్తిగతంగా ఒక పాడిరైతు కనీసం 10 సెంట్లు నుండి గరిష్టంగా 50 సెంట్లలో ఒక సంవత్సరము కాలం వరకు సాగు చేయాలని, జాబ్ కార్డు తప్పనిసరిగా ఉంటూ, 100 పనిదినాలు పూర్తి చేసి ఉండకూడదని, పశు గ్రాసాల సాగు పనిని రికార్డ్ చేసేది, చెక్ మెజర్ మెంట్, ఎం - బుక్ రికార్డ్ అంతా కూడా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ సిబ్బంది చేస్తారని, రికార్డు చేయబడిన ప్రాప్తికి సాగు ఖర్చులు లబ్ధిదారుని అకౌంట్‌కి జమ చేయ బడుతుం దన్నారు. బహువార్షిక పసుగ్రాసాల సాగు కోసం విత్తనాలు గాని/పిలకలు గాని తెలిసిన పాడి రైతుల వద్ద గాని కొనుక్కోవచ్చు/పశువైద్యాధికారి సూచించిన అమ్మకందారు వద్దన అయినా కొన వచ్చున్నారు. పశువైద్యాధికారికి అప్లికేషన్ ఫారం, లబ్ధిదారుని ఆధార్ కార్డు జిరాక్స్, జాబ్ కార్డు జిరాక్స్, సాగు చేయి తాలూక పొలం 1బి జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ మొదలగు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

ఒక సంవత్సరమునకు గాను ప్రభుత్వ ఇవ్వదలచుకున్న సాగు ఖర్చుల వివరాలు...

1) 10 సెంట్ల విస్తీర్ణం :
కూలీల వేతన ఖర్చు: 3000/-
మెటీరియల్ ఖర్చులు:3599/-
మొత్తం ఖర్చులు:6599/-

2) 20 సెంట్ల విస్తీర్ణం :
కూలీల వేతన ఖర్చు: 6000/-
మెటీరియల్ ఖర్చులు:7197/-
మొత్తం ఖర్చులు:13197/-

3) 30 సెంట్ల విస్తీర్ణం :
కూలీల వేతన ఖర్చు: 9000/-
మెటీరియల్ ఖర్చులు:10795/-
మొత్తం ఖర్చులు:19795/-

4) 40 సెంట్ల విస్తీర్ణం :
కూలీల వేతన ఖర్చు: 12000/-
మెటీరియల్ ఖర్చులు:14394/-
మొత్తం ఖర్చులు:26394/-

5) 50 సెంట్ల విస్తీర్ణం :
కూలీల వేతన ఖర్చు: 15000/-
మెటీరియల్ ఖర్చులు:17992/-
మొత్తం ఖర్చులు:32992/-

కావున దయచేసి అర్హతగల పాడిరైతులు త్వరగా స్పందించి..ఈ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారి లక్కినేని కిరణ్ కోరుతున్నారు.

గ్రంథాలయాలతో భవిష్యత్



విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ స్థితి గతులు ఎలా ఉన్నా గ్రంథాలయాల ప్రాముఖ్యత తగ్గదని సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్. విశ్వనాథం అన్నారు. పట్టణంలో శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో చేపట్టి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పుస్తకాలు జీవితాలపై బలమైన ప్రభావాన్ని చూపుతాయని, పుస్తకం చేత్తో పట్టుకుని చదవడం వల్ల నేరుగా మెదడు కణజాలలు అందుకు అనుసంధానించబడి చదివిన అంశాలపై పటిష్ఠత లభిస్తుందని అన్నారు. గతంలో ఎందరో జీవితాలు గ్రంథాలయాల్లోనే రూపుదిద్దుకున్నాయని, చదువరులకు యువతకు ఉద్యోగార్థులకు ఎప్పటికీ గ్రంథాలయాల్లో భవిష్యత్ ఉంటుందని అన్నారు. కంప్యూటర్లు, మొబైల్‌ఫోన్లు తదితరాల ద్వారా చదివే చదువుకి పుస్తకాల చదువుకి చాలా తేడా ఉంటుందని, గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండి విజ్ఞానాన్ని ఉచితంగా అందిస్తాయని అన్నారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. ఆశి గౌరీశంకర్, ఎస్.ఎం.సి ఛైర్మన్ ఎ.లత తదితరులు పాల్గొన్నారు.

గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా ప్రభుత్వ పాలన

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : గుంతలు లేని రోడ్డు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందని నౌపడ తెదేపా యువ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి అన్నారు. రూ. 5 లక్షల నిధులతో నౌపడా -వెంకటపురం రహదారిలో బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌అండ్ బి జేఈ జగదీష్, తెదేపా సీనియర్ నాయకులు వాడరేవు కృష్ణరావు, మహంతి రాజు, కర్రి బాలకృష్ణ, సిహెచ్ బాబ్జి, నీలాపు దాలయ్య,అప్పలరాజు, తేజ, గిన్ని నరసింహమూర్తి, బొమ్మాలి రోహిణి దాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మనోహర్‌ను కలిసిన జనసైనికుడు రాజారావు

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం గొల్లగండి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు జనసేన పార్టీ నేత చిన్నరాజరావు బుధవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో తీసుకు వెళ్లడానికి కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి మనోహర్ అన్నట్లు తెలిపారు.

ఆంగ్ల ఉపన్యాసకులు వీరాస్వామీ మృతి

విశాలాంధ్ర - కంచిలి : మండలం, బూర గాం గ్రామా నికి చెందిన ప్రముఖ విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు మద్దు వీరాస్వామి (66) గత రాత్రి గుండె పోటుతో మర ణించారు. జిల్లా స్థాయిలో ఇంగ్లీష్ లో అపారమైన విషయ పరిజ్ఞానం కలిగిన వీరాస్వామి పోస్టు గ్రాడ్యుయేషన్ లో ఐదు డిగ్రీలు పూర్తి చేశారు. అంతే కాకుండా నిరంతరం ఇంగ్లీషు లో నూతన పరిశోధనలు చేస్తూ తెలుగులో ఉన్న వినాయక వ్రతకల్పం, త్రినాథ వ్రతకల్పం, కార్తీక పౌర్ణమి కథ, మొదలగు వాటిని ఇంగ్లీషు లోకి తర్జుమా చేశారు. పరిసర ప్రాంతాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు మార్గదర్శి గా ఉండేవారు.ఆయన మృతి పట్ల సోదరుడు సీనియర్ న్యాయవాది మద్దు సర్వేశ్వర రావు, మద్దీల భీమా రావు, పిల్లల లింగరాజు మరియు గ్రామస్తులు నివాళులు అర్పించారు.

నారా లోకేష్ ని కలిసిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు

విశాలాంధ్ర - ఎటపాక : బుధవారం అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు కలిసి పోలవరం విలీన మండలాల సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో నుండి 18 సంవత్సరముల నుండి భద్రాచలం తెలుగుదేశం పార్టీలో ఏజెన్సీ గ్రామలు తన భుజాలపై వేసుకొని అప్పటినుండి తెలుగుదేశం అంటే చందు అని కూడా అంటారు . ఇప్పుడు ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలు విడిపోవడంతో ఆంధ్ర రాష్ట్రంలోని ఎటపాక మండలంలోని ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజ లు సహకారాలు పొందుతూ ఎంతో మంచి పేరు తెచ్చుకొని ముందు కు సాగుతున్నారు. నారా లోకేష్ వల్లభనేని చందు ని పిలిపించి విరామ సమయంలో ఎటపాక మండలంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు . తరువాత వల్లభనేని చందు పోలవరం ముంపు భూములకు పరిహారం చెల్లించవలసిందిగా మంత్రి కి విజ్ఞప్తి చేసారు . వెంటనే మంత్రి స్పందించి తన ఓఎస్డిని ఈ విషయంపై దృష్టి పెట్టాల్సిందిగా ఆదేశించారు. అలానే ఏజెన్సీలోని విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టాలని లోకేష్‌ని కోరారు. పాడేరు జిల్లా కేంద్రం మా ప్రాంతానికి చాలా దూరంగా ఉందని ఎన్నికలకు ముందు టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు విలీన మండలాలు జిల్లా కేంద్రంగా రంపచోడవరం జిల్లా కేంద్రంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.